**Mohan M. Venigalla, PhD, PE**
Associate Professor
Civil, Environmental, and Infrastructure Engineering Department
The Volgenau School of Information Technology and Engineering

4400 University Drive, MS 4A6
Fairfax, Virginia 22030

Phone: 703-993-1630
Email: mvenigal@gmu.edu
Web: www.civil.gmu.edu

GEORGE MASON UNIVERSITY

శుభాశీస్సులతో
మీ
వేటూరి సుందరరామమూర్తి
24.12.05

September 25, 2007

శ్రీ వేటూరి సుందర రామమూర్తి గారికి నమస్సుమాంజలి

2005 December మాసంలో మిమ్మల్ని Hyderabad Airport లో యాదృచ్ఛికంగా కలిసినప్పుడు మీరు నా Business Card వెనక రచించిన శుభాశీస్సులను పదిలంగా దాచుకున్నాను.

Professor మోహన్‌గా పరిచయం చేసుకుంటూ గత 5-6 వారాలుగా Washington DC నుంచి మీకు కనీసం 12 సార్లు phone చేసి ఉంటాను. ప్రతిసారి నాగురించి మీకు తెలిపే అవకాశమే కుదరలేదు. నేను వృత్తిరీత్యా అధ్యాపకుడ్ని - ప్రవృత్తి రీత్యా భావుకుడిని. అంతేకాదు తెలుగు భాషాభిమానిని. ఈ సంవత్సరం Washington DC లో జరిగిన TANA 2007 సభల సాంస్కృతిక సంఘ ఉపాధ్యక్షుడిగా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నా ఆధ్వర్యంలో జయప్రదంగా నిర్వహించబడ్డాయి.

తెలుగు భాషమీద నాకున్న అభిమానంతోనే ఎంతో పెట్టుబడి పెట్టి TeluguOne.com లో భాగస్వామినయ్యాను, ఆ సంస్థ నిర్వాహక సంఘంలో సభ్యుడిగా కూడ వ్యవహరిస్తున్నాను [Board Member]. TeluguOne Radio on Internet, (TORI) అనే అనుబంధ సంస్థ నా నేతృత్వంలోనే నిర్వహించబడుతోంది. అంతేకాదు TORI లో నేను నిర్వహించే మోహనమురళీగానలహరి [నా పూర్తిపేరు మోహన మురళీధర్] అనబడే కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి అభిమానాన్ని సంపాదించుకుంది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం తెలుగుపాటల మాధుర్యాన్ని చవిచూస్తూ ప్రవాసాంధ్రుల జీవనసరళిని గురించి ముచ్చటించుకోవటం!

ఒక భావుకుడిగా, తెలుగు భాష యొక్క ప్రేమికుడిగా మీ రచనలకు నేనొక ఉన్మత్త అభిమానిని. మీరు నాకు గురుతుల్యులు, పితృసమానులు. మిమ్మల్ని కలుసుకోవడమే నా మహద్భాగ్యంగా భావిస్తున్నాను. అలాగే మీరందించిన ప్రోత్సాహంతోనే నా రేడియో కార్యక్రమంలో భాగంగా మీతో పరిచయ కార్యక్రమం నిర్వహించాలన్న కోరికతో గత కొద్దివారాలుగా మీకు Telephone చేస్తున్నాను.

ప్రతిసారి మీతో సంభాషించడానికి ఏదో ఒక ఆటంకం ఏర్పడుతోంది. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నాను. మీతో నేను చేయనున్న పరిచయ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వేలాది తెలుగువారికి, అందునా బాగా చదువుకొని మంచి అభిరుచి ఉన్న తెలుగువారికి చేరనున్నది. ఈ పరిచయం ద్వారా మీరు తెలుగు వారికి అందించిన వేలకొద్దీ మంచి పాటల వెనక ఉన్న మేధావి తంత్రులను మీ మాటల్లోనే శ్రోతలకు వినిపించి ఆ మాటలను పదికాలాల పాటు పదిలపరచాలని నా కోరిక.

మీకున్న పాండిత్యంలో వెయ్యవ వంతు కూడా నాకు లేకున్నా ఈ పరిచయ కార్యక్రమాన్ని మీకు కూడా ఆసక్తి కలిగేలా నిర్వహించగలనన్న ఆత్మవిశ్వాసం నాకుంది. సినీరంగంలోని ఇతర ప్రముఖుల సిఫారసుతో మీవద్దకు వచ్చే అవసరం కనపడటం లేదు నాకు. మీ అభిమానిగానే అర్థిస్తున్నాను. దయచేసి నా అభ్యర్థనను మన్నించండి. ఈ Telephone Interviewకు కనీసం ఒక గంట వ్యవధి కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

ఈ ఉత్తరం మా TeluguOne staff మీకందిస్తారు. మీ జవాబు కోసం రెండు రోజుల తర్వాత మళ్ళీ phone చేస్తాను. ఈ లోగా మీకు వీలుకుదిరితే నాకు మీరే Telephone చేయండి. నా Number [redacted] మీకు e-mail సదుపాయం ఉంటే మీరు [redacted] కు e-mail చేయండి.

భవదీయుడు
మోహన మురళీధర్
(ఇప్పటికీ విక్రమార్కుడు కూడా!)